మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 11 జనవరి 2024 పేజీలు 8

# రుణాలు అందజేయడంలో బ్యాంకర్లు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ బిఎం.సంతోష్**




**గద్వాల మేజర్‌న్యూస్:** బ్యాంకర్లు రుణాలు అందజేయడంలో జిల్లా ప్రజలకు, రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకర్లతో జిల్లా శాసనసభ్యులు బండ్లకృష్ణమోహన్ రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల బ్యాంకు వారిగా గ్రామ పంచాయతి, రైతు వేదికలలో ఎవరు ఎంత టార్గెట్ రీచ్ అయ్యారన్నది మీ స్తాయిలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులకు అవసరమయ్యే రుణాలు ,విద్యా కు సంబంధించిన



రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్ల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఏ సమస్య ఉందో వివరాలు ఇవ్వాలని, అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. బ్యాంకర్ల వారిగా ఇచ్చే డేటా కరెక్ట్‌గా ఉండాలని, సంబంధించిన మిగతా 2లో

# యన్మన్‌గండ్ల డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికలో.. వీడని సందిగ్ధత

**- పట్టాలు ఇవ్వకుండానే సర్పంచ్ చెప్పాడని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి చేరిన కొందరు గ్రామస్తులు**



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన ఎన్మన్‌గండ్ల శివారులో ఏర్పాటుచేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపిక రాజకీయ జప్యంతో సంధిక్తత నెలకొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం మిగతా 2లో

# దళిత బంధు ఇస్తారా..! ఇవ్వరా.!

**దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ది దారులకు దళిత బంధు ఇవ్వాలని వనపర్తి సెగ్మెంట్ దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు కోళ్ల వెంకటేష్, గంధం పరం జ్యోతిలు డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గత ప్రభుత్వాహయంలో దళితులు ఆర్థికంగా ఎదగడం కోసం దళిత బంధు పథకం పెట్టిందన్నారు. ప్రతి దళితుడు ధనవంతుడు కావాలనే ఉద్దేశంతో రూ:10 లక్షల రుణాన్ని ఇచ్చి తమకు నచ్చిన వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలని విషయాన్ని నిర్దేశించిందన్నారు. వనపర్తి సెగ్మెంట్ లో మొదటి విడతగా 100 మందికి దళిత బంధు ఇచ్చారని వారు చెప్పారు. రెండో విడతగా 1200 మంది దరఖాస్తు చేసుకున్నామని వారు తెలిపారు. దళిత బంధు కోసం సంబంధించి బ్యాంకు వారి సూచనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా దరఖాస్తు చేసుకున్నామని వారు గుర్తు చేశారు. దళిత బంధుకు సంబంధించిన వివరాలు అధికారుల దగ్గర ఉందన్నారు. బ్యాంకర్ల దగ్గర కూడా ఎకౌంటు ఓపెన్ చేశామని వారు చెప్పారు. రూ: 10 లక్షల ఆర్థిక సాయం చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పేరున 12 లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. కానీ గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి రూ 10 లక్షల దళిత బంధు ఇస్తారా..! లేదా 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం పేరిట దళితులకు ఆర్థికసహాయం మిగతా 2లో

# 15న నల్లమల్ల చెంచులతో మాట్లాడనున్న ప్రధాని మోదీ

**- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెంచులతో వర్చువల్‌గా నిర్వహించే సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రధాని నిర్వహించే సమావేశపు ఏర్పాట్లు, జన్ మన్ పథకం అమలుపై బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈనెల 15వ తేదీన 1000 మందితో చెంచులతో ప్రధాని వర్చువల్ సమావేశానికి కావలసిన అన్ని ఏర్పాట్లను మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులనుఆహ్వానించాలని సూచించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 88 చెంచుపెంటల్లో నివసించే 1000 మంది చెంచులకు ఆధార్ కార్డులు ఇప్పటివరకు లేకపోవడంతో జిల్లాలో 8 ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేసి యుద్ధ ప్రాతిపదికన నేటి వరకు 400 మందికి ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ పూర్తి జరిగిందని, చెంచు ప్రతి ఒక్కరికి ఆధార్‌అందేలా చూడాలని ఆదేశించారు. అదేరోజు లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆధార్‌కార్డులు, జన్‌మన్ బ్యాంక్‌అకౌంట్, ఆయుష్మాన్ భారత్‌కార్డుల అందజేయడంతోపాటు ప్రత్యేక మెడికల్ ఎంఎంయు వాహనాన్ని ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, మిగతా 2లో

# ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తాం

**: ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**వంగూరు మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారం మండలపరిధిలోని ఉల్లంపల్లి వెనుమల్లపల్లి కొండారెడ్డిపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉల్లంపల్లి గ్రామంలో నూతనంగా చౌక ధర దుకాణాన్ని ప్రారంభించారు. దీంతోపాటు ప్రజల కోరిక మేరకు గ్రామానికి బిటి రోడ్డు సౌకర్యం అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం ప్రాథమిక పాఠశాలకు కావలసిన అదనపుగదులనుత్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వెనమలపల్లి గ్రామంలో జెడ్పిటిసి నిధులతో సమకూర్చిన ఎల్ఈడి వీధిలైట్లను అందజేశారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రంథాలయం బీసీ కమ్యూనిటీ భవనాలకు భూమి పూజ చేశారు. సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పనిచేస్తుందన్నారు. గ్రామాలలో ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి త్వరలో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిందని నిమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కేవీఎన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సర్పంచులు బక్కయ్య కాయితి భారతమ్మ లింగమ్మ అల్వాల్ రెడ్డి క్యామ పరశురాములు మిగతా 2లో

# ఛాయ్ వాలా ప్రధాని.. బిజెపిలో మాత్రమే సాధ్యం..

- **పేదరికం నుంచి వచ్చాడు కాబట్టే పేదల కష్టాలు ప్రధానికి తెలుసు**
- **వికసిత భారత్ సంకల్ప యాత్రలో బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్**



**కోస్గి, మేజర్ న్యూస్ :** చాయ్ వాలా ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఒక్క బిజెపి ద్వారా మాత్రమే సాధ్యమని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన మోదీకి పేద ప్రజల కష్టాలు బాగా తెలుసని అందుకే పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కోస్గి మండలంలోని చెన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ కార్యక్రమంలో శాంతికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో పాయింట్‌లో ఫోటోదిగి వికసిత భారత్ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మరొక్కసారి ప్రధానమంత్రి అయితే ఈ దేశం సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటిని ప్రజలకు మరింత చేరువాయేలా చేస్తామని పేర్కొన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని ప్రారంభించారని అన్నారు. వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కావికాస్ నినాదంతో తమ ప్రభుత్వం ముందుకు మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
11 జనవరి 2024

## బ్యాంకర్లు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఉండాలని ఎల్‌డిఎంకు ఆదేశించారు. గద్వాల్ నియోజకవర్గ శాసనసభ్యులు కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కోసం అందరి సహకారంతో కొన్ని పథకాలు తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. నాబార్డు ద్వారా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకుల వారీగా ప్రణాళికలురూపొందించుకొని ఈ ఆర్థిక సంవత్సరం మెరుగు పరచాలని అన్నారు. పిఎంఇబివై, పిఏంజెబివై ఇన్సూరెన్స్ పథకాలు అర్హులైన అందరికి అందేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా రుణాలు చెల్లించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్.బి.ఐదిభో జిత్ బౌర, ఎల్‌డిఏం అయ్యప్ప రెడ్డి, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ, తదితర బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## వీడని సందిగ్ధత

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టింది, అవి పూర్తయి ఆరు నెలలు గడిచిన లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ నాయకుల సమన్వయంలోపంతో లబ్ధిదారుల ఎంపిక చేయలేక పోయారు. అంతలోనే ఎన్నికలకోడ్ రావడంతో ఎంపిక నిలిచి పోయింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇదే అదునుగా భావించి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జయమ్మ భర్త హనుమంతు కొందరి లబ్ధిదారుల లిస్ట్ తయారుచేసి డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లలోకి పంపారు. సంబంధించిన ప్రతిపాదనలు లేకుండానే పట్టాలు ఇవ్వకుండానే నోటి మాటలతో పంపారు. **తహశీల్దార్ మల్లికార్జునరావు వివరణ.** అక్కడికెళ్లిన గ్రామస్తులకు పట్టాలు ఇవ్వలేదు హౌసింగ్ అధికారుల ఆదేశాల మేరకు సంబంధించిన అధికారులు పత్రాలు తయారు చేసి సరైన లబ్దిదారులను ఎంపిక చేసి పత్రాలు ఇచ్చిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు.గౌరవ ఎంఎల్ఏ ఎంపీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు పట్టాలు ఇస్తామని తహశీల్దార్ మల్లికార్జున రావు వివరణ ఇచ్చారు.

## దళిత బంధు ఇస్తారా..! ఇవ్వరా.!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తారా చెప్పాలన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారికి దళిత బందు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు వెంకట్ పెబ్బేరు, గంధం శరవంద, పానుగంటి సురేష్, గంధం విజయ్ కుమార్, ఎం రాములు, వడ్డెమాన్ రవి, దానేలు, సిరివాటి శెంకర్, అఖిలేందర్, కొమ్ము లక్ష్మి, ద్వారపోగు నాగరాజు, మధు మాలపల్లి తదితరులు పాల్గొన్నారు.

## 15న నల్లమల్ల చెంచులతో మాట్లాడనున్న ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, మలీటపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు జిల్లాలోనిచెంచుగుడాల్లో ఈ పథకం ద్వారా ఏర్పాటు జరగనున్నాయని చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని పీవీటీజీ ఆవాసాల్లోని వారందరికీ వివిధ పథకాలను మిషన్ మోడ్‌లో పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ మేనేజర్ జాఫర్ హుస్సేన్, శ్రీకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీటీసీ రమేష్ గౌడ్ తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ పాండురంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి శంకర్ యాదవ్ తిరుమలయ్య జంగయ్య వేమారెడ్డి రామస్వామి కృష్ణారెడ్డి ముత్యాల లక్ష్మారెడ్డి సతీష్ రెడ్డి చంద్రమౌళి సలేశ్వరం జనార్ధన్ జయప్రసాదరావు శేఖర్ పాండు గువ్వ శివశంకర్ రఫీ గఫూర్ గెలవయ్య బసవలింగం చంద్రశేఖర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఛాయ్ వాలా ప్రధాని.. బిజెపిలో మాత్రమే సాధ్యం..

(మొదటి పేజీ తరువాయి)

సాగుతున్నదన్నారు. ఈ సందర్భంగా వికసిత భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని వీడియో ద్వారా ప్రజలతో కలిసి శాంతి కుమార్ తిలకించారు. వికసిత భారత్ క్యాలెండర్, బుక్లెట్ ను విడుదల చేసి గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్, కొడంగల్ అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, నారాయణ రెడ్డి, భాస్కర్, శ్రీకాంత్, ఎర్రం మల్లేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్ కళాశాలల సమావేశం

**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్** :ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ ఎన్నిక సమావేశము జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నేడు 11 గంటలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య కార్యవర్గ ఎన్నిక సమావేశము నిర్వహిస్తామని మహబూబ్నగర్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంగం అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి బుధవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ హాజరవుతారని తెలిపారు.

# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్ :** గట్టు మండల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేను సర్పంచ్ ఘనంగా సత్కరించారు. వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి వాల్మీకి ఆశీస్సులు పొందారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నూతన పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ హాల్, పల్లె ప్రకృతి వనం, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఇలాంటి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఆదర్శవంత గ్రామంగా కేసీఆర్ నాయకత్వంలోనే తీర్చిదిద్దుకోవడం సాధ్యమైనదని అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే సహాయ సహకారాలు మా గ్రామానికి ఉండాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏళ్లలో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ తో సాధ్యం కావడం జరిగిందని, గతంలో 60 ఏళ్ల కిందట గ్రామపంచాయతీలకు సరైన మౌలిక వదస్సు వసతులు లేకుండా గ్రామాలను పట్టించుకునే నాధుడు లేకుండా ప్రజలు ఎన్నో ఇబ్బందులను పేర్కొనేవారన్నారు. ఈ ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు. కానీ 9 ఏళ్ల కెసిఆర్ పాలన వల్ల గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడంతో పాటు గ్రామాలలో పరిపాలన ప్రజల వద్దకే తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి వైపుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కెసిఆర్ పాలనలో గ్రామపంచాయతీ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి అన్నారు. కెసిఆర్ గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, కార్యక్రమం, రైతు వేదిక, ప్రతి గ్రామపంచాయతీ ఒక ట్రాక్టర్, పారిశుద్ధ కార్మికులను, ఏర్పాటుచేసి గ్రామాలలో ఎలాంటి చెపుతా చదవడం లేకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామ గ్రామాలలో వైద్య సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అభివృద్ధిలో కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎవరు కూడా అధైర్య పడకండి సమన్వయంతో వేచి చూద్దాం.. గ్రామ అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండలం పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, గడ్డం కృష్ణారెడ్డి, బజారి, అలీ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, భాస్కర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కాదు ఆరాచకం ఆగింది టిపిసిసి : ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్




**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లాలో అభివృద్ధి ఆగలేదని, గత పాలకులు చేసిన అరాచకాలు మాత్రమే ఆగాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. పార్టీ నాయకులు ఎన్ పీ వెంకటేష్,సురేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ రాధాఅమర్‌లతో కలిసి డిసిసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం ఓ ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహబూబ్నగర్ మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల పనులు తెచ్చానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పడం పచ్చి అబద్ధాలన్నారు. గతంలో చేపట్టిన పనుల వివరాలు మొత్తం మా చేతుల్లో ఉన్నాయని, వాటన్నిటిని పూర్తిగా విచారణ చేసిన తర్వాత అభివృద్ధి పేరుతో జరిగిన మోసాలను బయట పెడతామన్నారు. కూల గొట్టిన పాత కలెక్టరేట్లో చేపట్టిన హాస్పిటల్ భవనానికి రోడ్డు కి మధ్య నిర్మాణాల సంగతి ఏంటో సమాధానం చెప్పకుండా మా పైనే దుమ్మెత్తి పోయడం తగదన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేపట్టిన అబద్దాల పుట్ట 100 రోజుల్లో బయటపడుతుందన్నారు. వివరాలు బయట వచ్చే వరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నెలరోజులు పాటు మెడిటేషన్ చేసుకుంటే బాగుంటుందని సూచించారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకుంటామే గాని ఎవరిని తమ పార్టీ లో చేర్చుకోవటం పై చర్చ జరగలేదన్నారు .పని చేసిన కార్యకర్తలకు అన్యాయం చేయబోమన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎ న్ పీ వెంకటేష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని ఇప్పటికైనా ప్రగల్బాలు మానుకోవాలన్నారు. ఓటమికి గల కారణాలు తెలుసుకోకుండా మతి భ్రమించి మాట్లాడటం తగదన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ అణిచివేతలు, దోపిడీ, కుట్ర ఆరాచకాలు మొత్తం త్వరలో బయట పెడతామన్నారు. పట్టణ ప్రజలను కులాలపరంగా విడదీసి భయభ్రాంతులకు గురి చేసి కొంతమందిని కక్షపూరితంగా జైలుకు పంపించిన వంటి వివరాలు రాసేందుకు పుస్తకం పడుతుందన్నారు. ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. మంత్రి గా శ్రీనివాస్ గౌడ్ చేసిన పాపాలకు జీవితం అంత శిక్షపడ్డ చాలదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మీ యాదవ్ నాయకులు రాములు యాదవ్, సిరాజ్ కాద్రి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు : మండల విద్య అధికారి లక్ష్మణ్ సింగ్



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదని మండల విద్యఅధికారి లక్ష్మణ్ సింగ్ తెలిపారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన జిహెచ్ఎం ఎన్. రామలింగం వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గురువులు ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది తమ వృత్తిలో సంతృప్తి చెందుతారన్నారు.పాఠశాల జిహెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిపించిన.ప్రధానోపాధ్యాయుడు రామలింగం ఎప్పటికీ విద్యార్థుల గుండెల్లో నిలుస్తారని ఆయన తెలిపారు.పాఠశాలను అటు విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన జిహెచ్ఎం రామలింగం ను పలువురు కొనియాడారు.అనంతరం జిహెచ్ఎం రామలింగం మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలు పైగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు చిన్న చింత కుంట లో నిర్వహిస్తూ విద్యార్థుల చక్కటి భవిష్యత్తుకై తన వంతు కృషి చేశానని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం జిహెచ్ఎం ను శాలువా పూలమాలతో సత్కరించారు.తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల బాధ్యులు రవికుమార్ లు జిహెచ్ఎంను సత్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ మోహన్ గౌడ్ ,కోఆప్షన్ మహమూద్, యాకోబ్, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయు రాలు కళ్యాణి, ఉపాధ్యాయులు మహమ్మద్ ముక్తార్. జ్ఞానేశ్వర్ సింగ్. శ్రీకాంత్ జ్యోతి కుమారి. శ్యామల వేణుగోపాల్. పిడి నరసింహులు గౌడ్ కృష్ణయ్య. స్వప్న. రజిత సాయిలు గౌడ్. వరలక్ష్మి కృష్ణయ్య .ప్రమీల. భార్గవి అతియా విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ సెంటర్లు ఒకే చోట నిర్వహించాలని తహసిల్దార్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రెవిన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4 ఎన్నికల పోలింగ్ సెంటర్లు ఒకే చోట నిర్వహించాలని కోరుతూ బుధవారం గ్రామ వార్డు సభ్యులు బొల్లం నరేందర్ గౌడ్ తహసిల్దార్ చిన్న క్రిష్టన్నకు వినతి పత్రం అందజేశారు. దానికి తహసిల్దార్ సానుకూలంగా స్పందించారని జిల్లా ఎన్నికల అధికారితో చర్చించి సర్దుబాటు అయ్యేవిధంగా చేస్తామని చెప్పడం జరిగిందని నరేందర్ గౌడ్ తెలిపారు.

## రోడ్డుపై పాతిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మన్‌ను తొలగించండి విద్యుత్ ఏఈకి విన్నవించిన రైతులు, యువకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం పక్కనుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులకు, రాయపల్లి గ్రామానికి వెళ్లే వాహనాలకి తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని వెంటనే రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ను అక్కడినుంచి తరలించాలని కోరుతూ బుధవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు, రైతులు విద్యుత్ శాఖ ఏఈ సుజాతకు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా ఈ విషయమై చెబుతున్నా ఎవరూ స్పందించకపోవడంతో బుధవారం విద్యుత్ శాఖ ఏఈకి మొరపెట్టుకున్నట్టు వారు పేర్కొన్నారు. స్పందించిన ఆమె ఆ ప్రాంతం నుంచి విద్యుత్తు ట్రాన్సు ఫార్మర్ను వేరేచోట ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపినట్టు వారు తెలిపారు. ఏఈకి వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల కేంద్రానికి చెందిన బుగ్గయ్య, బోడ శ్రీకృష్ణ, హరీష్, రాఘవులు, రవి, పలువురు రైతులు ఉన్నారు.

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కె కుషాను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్నకేసుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## గంధం బాలకృష్ణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణంలో ఇటీవల మరణించిన బాలకిష్టమ్మ కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు.వనపర్తి పట్టణ దళత వాడకు చెందిన బి అర్ ఎస్ నాయకులు గంధం బాలపీరు చెల్లెలు బాలకృష్ణమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన బాలకృష్ణమ్మను గుర్తు చేసుకుంటూ తనను పెద్ద అన్నయ్యగా గౌరవిస్తూ ఎంతో ఆప్యాయత, అనురాగం కలిగివుండేదని, తన సొంత చెల్లిని కోల్పోయినట్లుగా ఉందని ఆయన బాధను వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మున్సిపాల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, పాకనాటి కృష్ణ కంచె రవి, నాయకులు గంధం పరంజ్యోతి, శరవంద, గంధం నాగరాజు, గంధం కృష్ణయ్య, రాంచందర్,నందిమల్ల అశోక్ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా నిలుస్తున్న ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన బొల్లె జంగమ్మ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి సమకూర్చిన 5వేల రూపాయల నగదు, 50 కేజీల బియ్యాన్ని తన అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు, ఆపదలో ఉన్న వారిని ఆపద్బాంధవుడులా ఆశాదీప్ రెడ్డి ఆదుకుంటున్నారని వారు పేర్కొన్నారు, పేద ప్రజలకు అండగా నిలుస్తూ నేనున్నానంటూ ఆశాదీప్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అశోక్, పరుశరాములు, మహేష్, శంకర్, లాలు, ఆంజనేయులు, చంటి, హరీష్, బాలస్వామి, నందు యాదవ్,మల్లేష్, బాలకృష్ణ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## చెన్నారం రైతు సదస్సులో చక్రపూర్ విద్యార్థి ప్రతిభ



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండలంలోని చక్రపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి వి స్వాతి మల్లారెడ్డి యూనివర్సిటీ చదువుకుంటూ మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో, కేవికే మదనపురంలో రైతు సదస్సు నిర్వహించారు.దీనిలో భాగంగా మల్ల రెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు మోడల్స్ చెయ్యడం జరిగింది. సమగ్ర వ్యవసాయం మరియు కిచెన్ గార్డెన్ ప్రదర్శన చేశారు. %=ాఔజ్రూ% ప్రోగ్రాం కొరకు గత రెండున్నర నెలలుగా అక్కడే ఉంటూ రైతు వ్యవసాయ పనుల్లో పాల్గొన్నారు %జ%. స్వాతి, వ్యవసాయ సామాగ్రి మెరుగైన మోడల్స్ చేయడం వల్ల కళాశాల యజమాన్యం ఉత్తమ విద్యార్థిగా గుర్తించారు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు%జ%. గౌతమి ,ప్రియ, దివ్య, మౌనిక, సుప్రజ, రమీజా విధ్యాధినిలు అలాగే %ఎజఎ% కోఆర్డినేటర్లులు %ణతీ%. రాజేంద్ర, %ణతీ%.మస్తాన్,%ణతీ%.సురేష్, %ణతీ%.భవాని, %ణతీ%. అనిత %ఖఅస ఎశీశ్రీశ్రీవస్త్రవ% తరుపు నుంచి కవిరాజు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి. యస్ ఆదేశాల మేరకు మక్తల్ మండలం పరిధిలోని అనుగొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసు కళాబృందం వారి ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని వారు ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని ఎవరికైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న కారణాలతో బడి మానేసి పనులకు వెళ్తున్నారని తోటి విద్యార్థులు ఎవరైనా బడి మానేసి పనులకు వెళ్లిన, బాల కార్మికులుగా పనిచేసిన పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశలో బాగా చదువుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారుడ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు స్కూల్ అయిపోయిన వెంటనే ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ తో ఎక్కువ సమయం గడుపుతున్నారని సెల్ ఫోన్ ను ఎక్కువగా వినియోగించరాదని వాటివల్ల ఎక్కువగా అనర్థాలు జరుగుతున్నాయని కావున విద్యార్థులు సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల ఆప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్ తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కననికై ఎల్ఐసి ఉద్యోగుల ధర్నా



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ ఆవరణలో బుధవారం మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 వరకు ఎల్ఐసి క్లాస్ 1, క్లాస్ త్రీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగుల వేతన సవరణ బకాయి ఏర్పడి సంవత్సరం పైన గడిచింది కానీ ఇంతవరకు ఎలాంటి చర్చలకు పిలవలేదన్నారు. నూతన పెన్షన్ విధానం లో ప్రస్తుతం 10 శాతం మాత్రమే ఉన్న మేనేజ్మెంట్ కాంట్రిబ్యూషన్ 14శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కూడా ఎల్ఐసి లో ఇప్పటి వరకు అమలు జరగడం లేదన్నారు. ఎల్ఐసి సంస్థలో ఖాళీగా ఉన్న అన్ని క్యాడర్లలో తగినన్ని ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు. ఉద్యోగులు, అధికారుల సమస్యలపై యజమాన్యపు ఏకపక్ష నిర్ణయాలు సరైనవి కావని, వాటిని వ్యతిరేకిస్తున్నామని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఎల్ఐసి ఐపిఓ అనంతరం మారిన పరిస్థితులు ఒకపక్క పోటీదారుల వల్ల నూతన వ్యాపారం పై పడుతున్న ప్రభావం మరో పక్క సవాలుగా మారిన సందర్భంలో ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్లను పరిష్కరించి సానుకూల వాతావరణం కల్పిస్తే సంస్థ మరింత బలోపేతం కావడానికి శక్తి వంచన లేకుండా అందరము కృషి చేయగలమని కార్యదర్శి రంగారావు అన్నారు. ఏ పరిశ్రమ కైనా శ్రామికులకు మించిన శక్తి సామర్థ్యాలు ఉండవు కానీ ప్రభుత్వం పనిగట్టుకొని ప్రభుత్వ రంగ సంస్థలలోని శ్రామికులను వారి భవిష్యత్తును నిర్లక్ష్యం చేసే దిశగా ప్రయాణిస్తుందన్నారు. డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని నేడు ఐసిఈయు హైదరాబాద్ డివిజన్ నాయకుల పిలుపు మేరకు నేడు గద్వాల బ్రాంచ్లో అన్ని క్యాడర్లోని ఉద్యోగస్తులు 100శాతం ఈ ఒక్క గంట ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు.

## క్రీడల్లో యువకులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి : ఎర్రవల్లి ప్రీమియర్ లీగ్‌ని ప్రారంభించిన ఎస్సై





**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా క్రీడలు మానసిక వికాసంతో పాటు ఐక్యతకు చిహ్నాలని ఎర్రవల్లి మండల ఎస్సై అశోక్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కేంద్రంలోహనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎర్రవల్లి ప్రీమియర్ లీగ్ ఈపిఎల్ ను బుధవారం ఎస్సై అశోక్ బాబు ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేశాయన్నారు. క్రీడలతో శక్తిసామర్థ్యాలు పెంపొందిస్తాయన్నారు. నేటి యువతరం క్రీడలపై మక్కువ చూపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, రవి, కృష్ణ, యుగంధర్, నాగరాజ్, నరసింహ, రఘు సాగర్, పరుశురాం, జమ్మన్న సాగర్, రాజేష్, నరేష్ మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ స్కాన్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన స్కాన్ అండ్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో టెక్నాలజీ మారుతున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆధునిక పాఠ్యాంశాలలో భాగంగా స్కానింగ్ పాఠ్య పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఫోన్, స్మార్ట్ ఫోన్ ద్వారా విద్యార్థులు తమ సబ్జెక్టులను స్కాన్ చేసినట్లయితే అందులో పూర్తి వివరాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు, విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఇంటిదగ్గర స్మార్ట్ ఫోన్ ద్వారా స్కాన్ చేయడంతో పాఠ్యాంశం తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, రవీందర్, జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు యూసుఫ్ బాబా, ఫౌండేషన్ సభ్యులు గొడుగు మల్లయ్య, అవ గణేష్, మొహమ్మద్ హాసన్, తాండ్ర శేఖర్,బొల్గం శివ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు శ్రీను నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మహాతపస్వి శ్రీశ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి

- శ్రీశ్రీ డాక్టర్ వృషభలింగేశ్వర శివయోగులు, బంధనాళ వారి దివ్య సాన్నిధ్యంలో
- జనవరి 13వ తేదీ శనివారం నుండి 19వ తేదీ శుక్రవారం వరకు అంగరంగ వైభవంగా జాతర మహెూత్సవాలు
- క్షీరలీంగేశ్వర స్వామి చరిత్ర







**కృష్ణ మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలో పవిత్రమైన కృష్ణానది తీరాన శ్రీశ్రీశ్రీ సద్గురు క్షీరలీంగేశ్వరస్వామి కొలువు తీరడం కృష్ణ గ్రామ ప్రజలు చేసుకున్న పుణ్యఫలం. భారత చరిత్రలో పన్నెండవ (12) శతమానం మహాత్ముల కాలంగా ఈ దేవాలయం ఖ్యాతి పొందినది. ఇలపై కాలానుగుణంగా భగవంతుని ప్రతినిధులుగా మహాత్ములు, సాధువులు, యోగి పుంగవులు జయించి వారు జ్ఞానాన్ని అశేష జనానికి బోధించి వాళ్ళను సన్మార్గంలో పెడుతూ భూభాగంపై ఆధ్యాత్మికంగా సమతుల్యాన్ని కాపాడారు. ఇదేవరుసలోని మహత్ములల్లో కర్ణాటక రాష్ట్రంలోని బంధనాళ పరమపూజ్య సద్గురు శ్రీ శంకరలింగ శివయోగి మహస్వాములు, లచ్చన్న శ్రీ సిద్ధలింగ మహస్వాములు ముఖ్యమైనవారు. శ్రీశ్రీ సిద్ధలింగ మహస్వాముల వారి శిష్య మార్గంలో మహెూన్నత వ్యక్తిత్వం, మహా తపస్వి కృష్ణ గ్రామం శ్రీశ్రీశ్రీసద్గురు క్షీరలీంగేశ్వరమహస్వాముల వారు. కలియుగంలో కళ్యాణపూరం మహత్ములకు నిలయం. బీజాపూర్ జిల్లా హందిగానూర్ గ్రామంలో అంబిగర చౌడయ్య అనే మహాత్ముని కుటుంబం ఉన్నది.వారి వంశంలోని సద్భక్తులైన గిజిగేశ నీలమ్మ అను దంపతులకు (సిద్దిరాముడు పూర్తి పేరు), శ్రీ శ్రీ సద్గురు క్షీరలీంగేశ్వరమహస్వాముల వారు క్రీస్తు శకం 1890 సంవత్సరం శ్రావణ మాసంలో శుక్ల పక్షం సోమవారం నాడు జన్మించారు. శ్రీ సిద్ధలింగ మహస్వాముల వారి ఆదేశానుసారం కప్పత్తగుడ్డ అనే ప్రాంతంలో 12 సంవత్సరాల పాటు అన్నపానీయాలు తినకుండా గోర తపస్సు చేశాడు. సిద్దిరాముని భక్తికి మెచ్చి గురువు ప్రత్యక్షమై అదే వనంలో మేతకు వచ్చిన గోమాత పాలను సిద్దిరామునితో త్రాగించి తపస్సును ఆ గురువు విరమింప చేశారు.గోమాత పాలను గురువు ద్వారా పొందిన సిద్దిరాముడు క్షీరలీంగమహస్వామిగా (క్షీర అనగా పాలు) ,అనాటి నుండి నేటి వరకు శ్రీ సద్గురు క్షీరలీంగేశ్వర స్వామిగా వెలుగొందుతున్నాడు. అనంతరం ఆఖరి గడియాల్లో శ్రీ శ్రీ క్షీరలీంగేశ్వర స్వాములవారు తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ (నారాయణపేట) జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలకేంద్రంలోని కృష్ణానది తీరాన కృష్ణ గ్రామానికి విచ్చేసి పుణ్య కార్యాలు నిర్వహించారు. తన గురువు శ్రీ సిద్ధలింగమహస్వాముల వారి నామకరణంతో కృష్ణ గ్రామంలో 1948 సంవత్సరం జనవరి 14వ తేది మకర సంక్రాంతి పర్వదినాన (జాతర) బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. శ్రీశ్రీ సద్గురుక్షీరలీంగేశ్వర స్వాములవారు 1950 సంవత్సరం జనవరి 19 న భగవంతునిల్లో లీనమైనారు. స్వామి వారి పార్థివ దేహాన్ని కృష్ణ గ్రామంలో అశేష భక్తజన సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి. స్వామి వారి తమ సంచారంలో భక్తులు ఇచ్చిన కానుకలను సకల ఆస్తిని కూడా తన గురువు పీఠమైనా బంధనాళ శ్రీ శ్రీ సంగన బసవన శివయోగి స్వాములవారికి అర్పించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు బంధనాళ శ్రీశ్రీ వృషభలింగేశ్వర శివయోగి మహస్వాముల వారు కృష్ణ గ్రామాన్ని పుణ్య క్షేత్రంగా (మహతపస్వి శ్రీ సద్గురు క్షీరలీంగేశ్వర సంస్థాన కమరిమఠం) సర్వాంగ సుందరంగా, సుక్షేత్రంగా తీర్చిదిద్దారు. శ్రీ సద్గురు క్షీ ర లీ ం గే శ్వ ర స్వా వి ు బ్రహ్మోత్సవాల్లు 2024 జనవరి 13 వ తేదీ శనివారం ఉదయం శ్రీ క్షీరలీంగేశ్వర స్వామి మూర్తి మహపూజ, అలంకార కార్యక్రమాలతో పాటు సాయంత్రం హిందుపూర్ గ్రామ వ్యాస్తవ్యులైన కీ"శే" మహదేవమ్మ గౌడుసాని జోజే కీ"శే" అయ్యన్న గౌడ పోలీస్ పాటిల్ ఇంటి నుంచి కృష్ణ కామరి మాఠానికి సకల వాయిద్య వైభవములతో ఊరేగింపుగా పల్లకి సేవ, రాత్రి ఉఛ్ఛాయ (ప్రభోత్సవం), మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలిపారు. 14వ తేది ఆదివారం మకర సంక్రాంతి పర్వదినం ఉదయం పల్లకి సేవ ఊరేగింపుతో స్వామివారికి కృష్ణానదిలో గంగాస్నానము, రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం మహాగణారాధన సాయంత్రం 4 గంటలకు పురవంతిక సేవ, చిత్రదుర్గ వారి డోళ్ళు మరియు విశేషమైనా చండిమేళ వాద్యముల నాదంతో సాయంత్రం 5గంటల 30 నిమిషాల సమయంలో మహారథోత్సవం, ధార్మిక గోష్టి, శ్రీ శ్రీ అభినవ రాచోటి వీర శివచార్య మహస్వాముల సోమవార పేటే హిరేమఠం రాయచూర్, శ్రీ శ్రీ పంచమ సిద్దలింగమహా స్వాములు పశిమాద్రి విరక్త మఠం నేరడగం, శ్రీ శ్రీ గురుమూర్తి శివచార్య మహస్వాముల సంస్థాన హిరేమఠం కడేచూర్, శ్రీ శ్రీ విజయరాజ్ తిలక్ సురేశ్వర జి ,కున్సీ, శ్రీశ్రీ డాక్టర్ క్షీరలింగ మహా స్వాములు చేగుంట, సాన్నిధ్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సందెపురాలు (చెతిరాయి పోటీలు),ఇసుక సంచి ఎత్తె పోటీలు నిర్వహించి గెలుపొందిన సభ్యులకు బహుమతులు అందజేస్తారు. జనవరి 13 వ తేదీ శనివారం నుండి 18 వ తేది గురువారం వరకు ప్రతి రోజు సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ప్రవచనాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తారు. 19వ తేదీ శుక్రవారం శ్రీశ్రీ సద్గురు క్షీరలీంగేశ్వర స్వామి 74 వ పుణ్యతీథి కార్యక్రమాలు, ఉదయం రుద్రాభిషేకం,మూర్తి పూజ, మధ్యాహ్నం మహగణారధానా మరియు సాయంత్రం సప్తరోహణము, అఖండ భజన సంకీర్తనలతో పలు కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ జాతర మహెూత్సవానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మరియు చుట్టు పక్కల ఆయా గ్రామాల,పట్టణాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఆనంతరం పవిత్రమైన కృష్ణా నదిలో పున్య స్నానాలు అచారించి శ్రీ సద్గురు క్షీరలీంగేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని , స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరన్నారు. మార్గ సూచిక శ్రీ శ్రీ సద్గురు క్షీరలీంగేశ్వర స్వామి దేవాలయనికి (కృష్ణ ) కు హైదరాబాద్ నుండి కృష్ణ రైల్వేస్టేషన్ కు నేరుగా రైలు మార్గం ద్వారా, మరియు హైదరాబాద్ నుండి రాయచూర్ మార్గం 167 జాతీయ రహదారి బస్సు సౌకర్యం ద్వారా మహబూబ్నగర్ ,మక్తల్, టైరోడ్ చౌరస్తా వరకు అక్కడి నుండి ఆటోల ద్వారా 4 కిలో మీటర్ల దూరం ప్రయాణించి కృష్ణ కు చేరుకోవచ్చును. అలాగే కర్ణాటక ,రాయచూర్ నుండి రోడ్డు,( బస్సు )రైల్వే మార్గాలు ద్వారా కూడా చేరుకోవచ్చును.



## శ్రీనిధి సిబ్బందికి పేస్కేల్ వర్తింపజేయాలి

### - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన స్త్రీనిది ఉద్యోగులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మహిళ సంఘ సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో నిరంతరం కృషి చేస్తున్న శ్రీనిధి ఇబ్బందికి సరైన వేతనం, గుర్తింపు ,ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్త్రీ నిధి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో స్త్రీ నిధి సంస్థను ఏర్పాటు చేశారని అనంతరం వచ్చిన ప్రభుత్వం వారి సేవలను ఉపయోగించుకుంటున్న తగిన విధంగా వారి సంక్షేమాన్ని ,ఉద్యోగ భద్రతను పట్టించుకో కుండా నిర్లక్ష్యం చేసిందని బట్టి విక్రమార్కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. సెర్ప్ మెప్మా సిబ్బందికి అమలుపరుస్తున్న విధంగా స్త్రీ నిధి సిబ్బందికి కూడా పే స్కేల్ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సెర్ప్ మరియు మెప్మా సమన్వయం తో లక్ష్యం నెరవేరే దిశగా స్త్రీనిధి సంస్థ ఉద్యోగులు నిరంతరం కష్టపడుతున్నారని వారికి సెర్ప్ మరియు మెప్మా సిబ్బందికి అమలుపరిస్తున్న విధంగా పేస్కేల్ను వర్తింప చేయాలని, స్త్రీనిధి సంస్థను ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ పై అంశాల అమలుకు సంబంధిత శాఖ మంత్రి తో కలిసి నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్టు అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.

## పిఆర్‌టియు టీఎస్కాలమానికి ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు టి ఎస్ ధన్వాడ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆవిష్కరించారు. ఇట్టి సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్,మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,బసన్న,బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, అఖీల్, బాలరాజు, శ్రీనివాసులు, కిష్టయ్య, సుధీర్ కుమార్, శ్రీనివాసులు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** జిల్లాలో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు మరియు ఎమ్మెల్సీలు కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్మణాచారి భవనంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కొనసాగడం చేత గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇలాగైనా కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి అనే ఆలోచనతో నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ కలిసి రాష్ట్రవ్యాప్తంగా పనిచేయడం చేత కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులు విజయం సాధించడం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం నలుగురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కలసికట్టుగా జిల్లాను ప్రగతి మార్గంలో నడిపించాలని ఆయన కోరారు. ఈనెల 12 శుక్రవారం 11 గంటలకు సాయి గార్డెన్ లో నిర్వహించే అభినందన సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు, ఎక్సైజ్ ప్రోహిబిషన్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ ,శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అభినందన సభకు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ %గూంఎవం% జి, కె కేశవులు గౌడ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ టౌన్ నాయకులు గోపి చారి, కొత్త రామస్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## టెలికం అడ్వైజరీ కమిటీ కమిటీ సభ్యులను సన్మానం చేసిన డీకే అరుణ



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** బిఎస్ఎన్ఎల్ టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, నిరంజన్ అమ్మ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గూటం శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీ రెడ్డిలను జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ బుధవారం తన నివాసంలో శాలువాతో సన్మానించారు. అరుణ మాట్లాడుతూ, పార్టీలో క్రమశిక్షణగా తమకిచ్చిన బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు భారతీయ జనతా పార్టీ గుర్తింపునిస్తుందని ఆమె కొనియాడారు. అది ఒక బీజేపీలోనే సాధ్యమని ఆమె అన్నారు. బాధ్యత ఏదైనాప్పటికీ పార్టీ ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తారని క్రమశిక్షణకు మారుపేరు బిజెపి కార్యకర్తలు అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియన్ నాయక్, పి సత్యం ,గాల్ రెడ్డి ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్, అచ్చిగట్ల అంజయ్య కౌన్సిలర్ రామాంజనేయులు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందచేసిన ఎమ్మెల్యే కార్యాలయ బృందం



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఖిలఘనపురం మండల కేంద్రానికి చెందిన టీ.రాముడుకి అస్పత్రి చికిత్స కోసం బుదవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సిబ్బంది లక్ష 50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందజేశారు. ఖిలఘనపురం మండల కేంద్రంలోని తెలుగువీధికి చెందిన రాముడు ఆనార్యోనికి గురైన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకపోయారు. ఆయన వెంటనే స్పందించి రాముడు ఆస్పత్రి ఖర్చు ల కోసం లక్ష 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించారు.మంజూరు చేసిన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు రహీం, తిరుపతయ్యలు అందజేశారు. చెక్కు మంజూరు కోసం కృషి చేసిన ఖిలఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి చరణ్ రెడ్డి, రమేష్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గురు స్వాములను సన్మానించిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం నుంచి శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములను బుధవారం మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ముందు గా ఆయన అయ్యప్ప స్వామినీ దర్శించుకొని ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్నారు. 41రోజులు దీక్ష చేసుకొని శబరిమల యాత్రకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ నారికేళ బీచ్చుపల్లి యాదవ్, నరేందర్ గురు స్వాములను నిరంజన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమంతా సుఖసంతోషాలతో వుంటూ తాము కూడా సుభిక్షంగా ఉండాలని 41రోజులు కఠినంగా దీక్ష చేసి శబరి మల దర్శానానికి వెళుతున్న అయ్యప్పలందరికి నిరంజన్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ వారి యాత్ర దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గురుస్వాములు గట్టు వెంకన్న, లక్ష్మినారాయణ, చెన్న రాములు, నందిమల్ల అశోక్, పుట్టపాకల మహేష్ నాయకులు తిరుమల్, కంచె, రవి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు



**గద్వాల మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రజా భవన్ సచివాలయంలో ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ అధ్వర్యంలో రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గద్వాల్ నియోజకవర్గ సమస్యలు, సివిల్‌సప్లయ్‌కి సంబంధించినపలు అంశాలు మంత్రికిదృష్టికితీసుకెళ్లడం జరిగింది.

### మాదకద్రవ్యాలు, ఉత్పత్తి, సరఫరా, రవాణా పై..

# పటిష్ట నిఘా ఉంచాలి

- కేసులలో పకడ్బందీ విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి
- పోలీస్‌స్టేషన్‌లలో అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్ పని తీరును మెరుగుపరుచుకోవాలి
- జిల్లా ఎస్పీ రితిరాజ్




**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాల ఉత్పత్తి , సరఫరా, రవాణా పై పోలీస్ అధికారులు పూర్తి స్థాయి లో పటిష్ట నిఘా ఉంచాలని, అట్టి కేసులలో పకడ్బందీగా విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని అలాగే పోలీస్ స్టేషన్ లలో కొనసాగుతున్న ఫంక్షనల్ వర్టికల్ పనితీరు ను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి యువత భవిష్యత్ ను ఛ్చిన్నా భిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల గురించి, ఎన్డిపిఎస్ యాక్ట్ గైడ్ లైన్స్ ప్రకారం కేసులు నమోదు, విచారణ, పంచనామా చేపట్టే క్రమం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి మాదక ద్రవ్యాలకు సంబందించి సమచారం వచ్చినప్పుడు అనుసరించవలసిన విధి విధానాలు, రైడింగ్, విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, , కేసు నమోదు, శాంపిల్ షేకరణ, పంచనామా నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, ప్రాపర్టీ డిస్పోసల్, చార్జి షీట్ సమయంలో పాటించాల్సిన నియమాలను పోలీస్ అధికారులకు వివారించారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కేసులో ప్రతి అంశాన్ని క్షణ్ణంగా పరిశీలించి పకడ్బదీగా లోతైన విచారణ చేపట్టాలని అన్నారు. ఫీల్డ్ లో, రోడ్ ల మీద మాదక ద్రవ్యాలు పట్టుబడితే అనుసరించిన విదివిదానాలపై పోలీస్ అధికారులు పూర్తి అవగాహన ను కలిగి ఉండాలని అన్నారు. ఆయా కేసులలో నిందితులకు తప్పకుండా శిక్ష పడేందుకు అదికారులు కృషి చేయాలని అన్నారు.ఆయా కేసులలో ప్రాపర్టీ డిస్పోసల్ ను జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి నిర్ణయం మేరకు చేయబడుతుంది అని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లలో రెగ్యులర్ గా అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్ అయిన రిసెప్షన్ మేనేజ్మెంట్, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్, స్టేషన్ రైటర్స్, కోర్టు డ్యూటీ, ఎన్డబ్ల్యూఎస్, ఇన్వెస్టిగేషన్, వర్టికల్ లలో పనితీరును మెరుగుపరుచుకోవాలని, అందుకు ఆయా విభాగాల సిబ్బంది పై నిరంతర పర్యవేక్షణ చేయలని సూచించారు. ఈ వారం లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి నో నంబర్, ఫేక్ నంబర్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లను గుర్తించి వాహనాలను సీజ్ చేయలని ఆదేశించారు. ఈ జూమ్ మీటింగ్ లో డిఎస్పీ వేంకటేశ్వర్లు, గద్వాల, ఆలంపూర్, శాంతి నగర్ సిఐలు శ్రీనివాస్, రాజు, శివ శంకర్ లు, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు





**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** గత నెల డిసెంబర్, 30,31న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ ,సీనియర్స్ షూటింగ్ బాల్ ఎంపికలలో నారాయణపేట జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు, క్రీడాకారిణులు అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించి, సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు సీనియర్ షూటింగ్ బాల్ పురుషుల విభాగంలో తిలక్ సింగ్ రాజ్ పురోహిత్ మక్తల్, మహిళా విభాగంలో ఆర్.స్వప్న గుర్లపల్లి, జూనియర్ షూటింగ్ బాల్ బాలుర విభాగంలో జి. జస్వంత్,నేరడగం ఆర్. మోహన్ గుర్లపల్లి, బాలికల విభాగంలో రీతు రాజ్ పురోహిత్ మక్తల్, ఎం. శివమ్మ ఉట్కూర్,మౌనిక జక్లేర్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ద్వారా సమాచారం అందినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు, క్రీడాకారిణులు ఈ నెల 12 నుండి 14 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను, క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన కోచ్ ఎస్. రమేష్ కుమారును మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్ రాజ్ పురోహిత్, జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, నేరడగం సర్పంచ్ అశోక్ గౌడ్, జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి. నర్సింహ గౌడ్, సత్య అంజనేయులు, మేస్త్రి ఆంజనేయులు, కావలి శ్రీహరి, బి .రూప, అబ్దుల్ రావూప్ ,బి. దీప, సి .అమ్రేష్, ఎస్. రమేష్ కుమార్, ఎన్. రాఘవేందర్, ఆర్. స్వప్న అభినందించారు.

## మూసాపేటలో మండల సర్వ సభ సమావేశం





**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిషత్ సర్వసభ సమావేశం 10 బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మూసాపేట రైతు వేదికలో నిర్వహించారు ఎంపీపీ కళావతి అధ్యక్షతన జరిగే మండల సర్వసభ సమావేశంలో ఎంపీడీవో స్వరూప తహసిల్దార్ బ్రహ్మ గౌడ్ జడ్పిటిసి ఇంద్రయ్య సాగర్ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి పాల్గొని సర్వసభ జరుపుకున్నారు ఈ జడ్పిటిసి ఇంద్రయ్య సాగర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమని ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఎంపీడీవో కార్యక్రమాలు నిర్వహించడం తప్పు పట్టారు ప్రజా పాలన దరఖాస్తులను డాటా ఎంట్రీ చేసే వ్యక్తులను ప్రైవేటు వ్యక్తులను ఎలా నియమిస్తారని ప్రజా ప్రతినిధులు తెలియకుండా మీకు సంబంధించిన వారిని నియమించడం సరైనది కాదని నిలదీశారు అనంతరం వేముల ఎంపిటిసి యాట సత్యనారాయణ మాట్లాడుతూ వేముల గ్రామంలో మిషన్ భగీరథ 2022లో నాణ్యతలేని పైప్ లైన్లు కనెక్షన్ చేసి లీకులు అవుతున్నాయని అన్నారు ఎస్టిమేషన్ ప్రకారం పైపులు లోతులో వేయకుండా గ్రామ సర్పంచ్ కాంట్రాక్టు తీసుకొని తక్కువలోతులో వేయడం వల్ల ఈ సమస్యలు జరుగుతున్నాయని సర్వసభ సమావేశంలో ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు కొందరు అచ్చాయపల్లె సర్పంచ్ చంద్రశేఖర్, నందిపేట సర్పంచ్ శేఖర్ గ్రామాలలో ప్రజలు కరెంటు బిల్లు పై నిలదీస్తున్నారు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక 9వ తారీకు నుండి కరెంట్ బిల్లులు కట్టవద్దని అనడంతో గ్రామాలలో ప్రజలు బిల్లులు కట్టాలా లేదా అని అయోమలో ఉన్నారని ఏఈ నిలదీశారు ప్రభుత్వం ఇచ్చే సూచనలను ప్రజాప్రతినిధులకు గ్రామల ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోకి వస్తాయని తెలియజేయాలి అని అన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్టు కేటాయించాలని దీపాదాస్ మున్షికి వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెం టు టికెట్ కేటాయించాలని కోరుతూ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది మల్లేపల్లి జగన్ బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ కి తన ప్రొఫైల్‌తో కూడిన వినతపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి అనేక సంవత్సరాల నుండి వివిధ హెూదాలలో పనిచేశానని వివరించారు, అదేవిధంగా నాగర్ కర్నూల్ లోకసభ ఇంఛార్జి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను ఆయన స్వగృహంలో కలిసి తన ప్రొఫైల్, పార్టీకి అందించిన సేవల వివరాలు అందించడం జరిగిందన్నారు, తాను స్థానికంగా నివాసం ఉంటూ న్యాయవాదవృత్తితో పాటు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, ప్రతిపక్షంలో ఉండి అనేక ఉద్యమాలలో పాల్గొన్నట్లు తెలిపారు, అదేవిధంగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి ని కలిసి మాట్లాడడం జరిగిందని తెలిపారు. అధిష్టానం గుర్తించి నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ను కేటాయించాలని మల్లేపల్లి జగన్ కోరారు.

## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎంలను భద్రపరిచిన గోడౌను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈవీఎం గోడౌన్‌లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాముకు భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేశారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, డిటి రఘు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నరేందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సంపత్ కుమార్, సిపిఐ పార్టీ నుంచి శివశంకర్, వైఎస్ఆర్సిపి పార్టీ నుండి హుస్సేన్ టిడిపి పార్టీ నుంచి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్‌ను కలిసిన సనాతన బాలస్వామి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** బుధవారం మాసబ్ ట్యాంక్ లోని డి ఎస్ ఎస్ భవన్ లో హెచ్ డబ్ల్యూ ఓ సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ఐఏఎస్ ను హెచ్ డబ్ల్యూ ల సంఘ రాష్ట్ర నాయకుడు సనాతన బాలస్వామి అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నరసింహారెడ్డి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి లకు రాష్ట్ర నలుమూలల నుంచి హెచ్ డబ్ల్యూ ఓ లు వచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రఘుమారెడ్డి, అమిత్, తిరుపతి, గోపాల్, సదానందం, గోపాల్ రెడ్డి , మాధురి, వేరోనికా, రెబెకా,శ్రీవేణి, యశోద, ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

## ఉదార స్వభావం చాటుకున్న ఫార్మసీ విద్యార్థులు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఫార్మసీ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు చలించి తోటి విద్యార్థులతో కలసి ?13000 (పదమూడు వేలు) సమీకరించి బుధవారం సత్యనారాయణ భార్యకు అందజేశారు. శ్రీనివాస్, దేవేందర్ వాసు పాల్గొన్నారు.

## కౌకుంట్ల క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన ప్రముఖ సామాజికవేత్త



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో తుమ్మల స్టేడియం క్రికెట్ టోర్నమెంట్‌లో షేక్ అబ్దుల్ జాంగిర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలం క్రీడాకారులు బి టీం, మరియు సి టీం ,క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేసిన ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్. కౌకుంట్ల మండల గ్రామ ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులను నమోదు చేయడంలో రాష్ట్రంలోనే మొదటి మున్సిపాలిటీ - వార్డు ఆఫీసర్లను, అధికారులను, అభినందించిన కమిషనర్ గోల్కొండ నరసయ్య



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలను ప్రజలకు అందించాలని సంకల్పంతో ప్రజా పాలన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రప్రజలకు ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా అందజేస్తామని సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఆయా మున్సిపాలిటీలో గ్రామాలలో అధికారులు త్వరగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలతో జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తన సిబ్బందితో రాత్రి పగలు ఎంతో చాకచక్యంగా మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న పది వార్డులకు సంబంధించిన 3499 దరఖాస్తులను రాష్ట్రంలోనే మొట్టమొదటి మున్సిపాలిటీగా అల్లంపూర్ మున్సిపాలిటీ 100% పూర్తిచేయడం జరిగింది. అల్లంపూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహించే సిబ్బంది పేద ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలకు పేద ప్రజల దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం చాలా సంతోషకరమని అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది అందరిని ప్రత్యేకంగా అభినందించారు. అల్లంపూర్ మున్సిపాలిటీ లోని ఉన్న పది వార్డులకు 3499 దరఖాస్తులు అన్నింటిని 100% నమోదు చేయడం పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయించి రాష్ట్రంలోనే మొట్టమొదటి మున్సిపాలిటీగా దరఖాస్తులను పూర్తి చేయడంలో చాలా సంతోషకరమని కమిషనర్ గోల్కొండ నరసయ్యను, సిబ్బందిని, అల్లంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమా, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రత్యేకంగా వారిని అభినందించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను 100% అలంపూర్ మున్సిపాలిటీ అధికారులు పూర్తి చేయడంలో ఆర్ డి ఎం ఏ అధికారి కమిషనర్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు షరీఫ్ అహ్మద్ నారాయణ, మద్దిలేటి, ఆంజనేయులు రహిమతుల్లా షేక్షావలి కృష్ణ రామకృష్ణ ,దితరులు ఉన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పి ఆర్ టి యు శ్రీరంగాపూర్ మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరించిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారు పి ఆర్ టి యు శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షుడు దాసరి చిన్న రాములు, ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీరంగనాథ స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి శ్రీమతి గాయత్రి పృథ్వీ రాజు, సర్పంచ్ వినీలా రాణి కురుమయ్య, జెడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , పి ఏ సి ఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు , స్థానిక ఎస్సై వెంకట స్వామి , పి. ఆర్. టి. యు. టీ.ఎస్. జిల్లా అధ్యక్షులు సూగూరు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి మోరెడ్డి బౌద్ధా రెడ్డి , గౌరవ అధ్యక్షులు సూర చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి నాగరాజు, భారాస సీనియర్ నాయకులు పృథ్వీ రాజు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమమే సంఘం ప్రధాన ఆశయం జిల్లా అధ్యక్షులు సూగూరు వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రధాన అజెండాగా పని చేస్తున్న ఏకైక సంఘం పి.ఆర్.టి.యు. టీ.ఎస్. అని ఉద్ఘాటించారు. పెండింగ్ బిల్లులు, డీ.ఏ. లు సత్వరమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రామచంద్రయ్య, నాగేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జిల్లా బాధ్యులు శివశంకర్ యాదవ్, బాల సుబ్రహ్మణ్యం, లెక్చరర్ కురుమూర్తి, పెబ్బేరు మండలం అధ్యక్షుడు దయానంద్, మండల బాధ్యులు నరేష్, ప్రాథమిక సభ్యులు, ఎల్లయ్య, ఎల్లస్వామి, విజేయుడు, నిరంజన్, వెంకట స్వామి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పారదర్శకంగా నమోదు చేయాలి : జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి తప్పిదాలు లేకుండా వెబ్? సైట్ లో నమోదు చేయాలని జిల్లా జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డిఆర్డిఏ పిడి నర్సింగ్ రావు లు ఆదేశించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహిస్తున్న ఐదు గ్యారెంటీల దరఖాస్తుల డేటా ఎంట్రీ పనులను బుధవారం డిపిఓ కృష్ణ డిఆర్డిఓ నర్సింగరావులు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఐదు గ్యారెంటీలకు సంబంధించిన 2,72,874 ప్రజాపాలన దరఖాస్తుల వచ్చాయని నేటి మధ్యాహ్నం 12 గంటల వరకు 1,40145 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా లో 51.20% నమోదు ప్రక్రియ పూర్తి అయ్యిందని డిపిఓ కృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహించి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసేలా సూచనలు జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈనెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యత తో భద్ర పరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలను సేకరించాలని సూచించారు. ఫోన్? నెంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లు పక్కాగా నమోదు చేయాలని, పగలు రాత్రి పనిచేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. రేషన్ కార్డు ఇతరత్రా సమస్యలకు సంబంధించిన వచ్చిన 68,3841 దరఖాస్తులను తర్వాత ఆన్లైన్ లో నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధరల ప్రకారం కందులు కొనుగోలు చేయాలి - అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



**గద్వాల మేజర్ న్యూస్ :** ధరల స్థిరీకరణ నిధి పథకం కింద రైతుల దగ్గర నుండి మార్కెట్ ధరల ప్రకారం కందులు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు జిల్లా కొనుగోలు కమిటీని ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన కందులు కొనుగోలుపై జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరల స్థిరికరణ నిధి పథకము (పిఎస్ఎఫ్ఎస్) క్రింద జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల దగ్గర మార్కెట్ ధరల అనుగుణంగా రైతుల దగ్గర నుండి కందులు కొనుగోలు చేయాలని డిఎల్ పిసిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 22590 ఎకరాల్లో కందిసాగు చేయటం జరిగిందని అధికారులు అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఎకరాకు 5 క్వింటాళ్ల చొప్పున గరిష్టంగా కొనడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం జిల్లాలో మొత్తం 10 కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కందుల సేకరణ జరగాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిఓ ప్రసాద్, డిఎమ్ ఓ పుష్ప, డిఏఓ గోవింద్ నాయక్, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఎస్ డబ్ల్యుసి మేనేజర నాగ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఈ- కేవైసీ చేసుకోవాలి : తహసిల్దార్ సి.కృష్ణయ్య



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డులను ఈ- కేవైసీ చేసుకోవాలని మండల తహసిల్దార్ సి. కృష్ణయ్య తెలిపారు.బుధవారం మండల మహిళా సమాఖ్య సమావేశం హాల్ లో మండల రేషన్ డీలర్ల సమావేశంలో పై విధంగా మాట్లాడారు.లబ్దిదారులు తమ ఆధార్ కార్డులను ఈ- కేవైసీ చేసుకుంటేనే రేషన్ బియ్యాన్ని పొందుతారని లేనిపక్షంలో రేషన్‌బియ్యం రావన్న విషయాన్ని గుర్తుంచుకో వాలన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులు తమ ఆధార్ కార్డులను ఈ –కేవైసీ చేసుకునేలా రేషన్ డీలర్లు ఒత్తిడి తీసుకురావాలని రేషన్ బియ్యం ప్రతి నెల 1 నుంచి15 వరకు బియ్యం వేయడం జరుగుతుందని బినామీ పేర్లతో రేషన్ షాప్‌లను నడిపితే డీలర్లపై చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు అంతకుముందు తహసిల్దార్ కార్యాలయంలో అభయహస్తం దరఖాస్తులను ఆన్‌లైన్ పక్రియను పరిశీలించారు. త్వరితగతన దరఖాస్తులను కంప్యూటరీ కరణ పూర్తిచేయాలని తహసిల్దార్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీ వరప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శేఖర్, ఆర్ఐ తిరుపతయ్య తో పాటు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## కష్టమ్స్ మిల్లింగ్ రైస్‌ను ఈ నెల 20 వరకు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

**గద్వాల మేజర్ న్యూస్ :** ఖరీఫ్, రబీ కి సంబంధించిన కష్టమ్స్ మిల్లింగ్ రైస్ (బియ్యం)ను ఈ నెల 20 వరకు రైస్ మిల్లర్లు పూర్తి చేయాలనలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్సు హాలు నందు జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఆయా మిల్లర్లు బియ్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇచ్చే సిఎంఆర్ బియ్యాన్ని 100 లస్యాన్ని పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి రోజు మిల్లింగ్ కెపాసిటిని బట్టి రైస్ ను 100 % పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి రోజు మిల్లుకు ఉన్న కెపాసిటిని బట్టి డైలీ టార్గెట్‌ను పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఒక్కో రైస్ మిల్లును రివ్యూ నిర్వహించి వారికి కేటాయించిన బియ్యం, ఉన్న బ్యాలెన్స్ ను మిల్లు కేపసిటిని బట్టి 10 రోజులలో ఖరీఫ్, రబీ దాన్యాన్ని పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వానికి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం అందించని పక్షంలో కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్‌లు, డి ఎం, విమల, కనకయ్య, మంగమ్మ, రైస్ మిల్లర్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22న సెలవు ప్రకటించాలి

### - జన్మభూమి బజరంగ్ దళ్ డివిజన్ కన్వీనర్ శివచంద్ర



**అర్బన్ మేజర్ న్యూస్:** అయోధ్యలో జనవరి 22న రాములవారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని జన్మభూమి బజరంగ్ దళ్ డివిజన్ కన్వీనర్ శివచంద్ర కోరారు అనంతరం వారు మాట్లాడుతూ అచ్చంపేటలో మద్యం. మాంసం దుకాణ దారులు స్వచ్ఛందంగా బందును పాటించాలని ప్రతి ఒక్కరూ రాములవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో బాగం కావాలన్నారు కార్యక్రమంలో భజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు పోషక ఆహార పదార్థాలు చాలా ముఖ్యమైనది : డిప్యూటీ డీఎంహెచ్ఓ శైలజ



**మరికల్ మేజర్‌న్యూస్:** పసిపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం చాలా ముఖ్యమైనదని నారాయణపేట జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ శైలజ తెలిపారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఐదవ అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిలతో అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ శైలజ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే సరైన పోషక పదార్థాలు కలిగిన ఆహారం తీసుకుంటేనే శారీరకంగా, మానసికంగా శక్తివంతమైన ఆరోగ్యంగా ఉండడానికి చాలాఅవకాశం ఉంటుందని అన్నారు. రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే ఐరన్, ఆకుకూరలు, బెల్లం ఇతర పోషక ఆహారం కలిగిన పదార్థా లను ఎక్కువగా తినడం వల్ల చాలా మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కిరీటి, ఎంపిహెచ్ఓ లు అరవింద్, గోవిందరాజు అంగన్వాడి సూపర్వైజర్ మహేశ్వరి, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఆయా అనిత తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయ జాతర హుండీ ఆదాయం లక్షా ఇరవై ఎనిమిది వేలు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర మహెూత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఆలయ కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో హుండీ ఆదాయం లక్షా ఇరవై ఎనిమిది వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు, వెండి ముప్పై గ్రాములు వచ్చింది అని అన్నారు. అమ్మ ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది అని భక్తుల తాకిడి ఎక్కువవుతోంది అని అన్నారు.భక్తుల సౌకర్యాలను మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డి గ్రామ సర్పంచ్ జంగమ్మ ఉప సర్పంచ్ పెద్దలు నారాయణ రెడ్డి జగన్మోహన్ రెడ్డి తాణెం రాజు మాదవులు మైనోద్దీన్ నర్సింహులు మల్లేష్ పూజారులు శ్రీకాంత్ శర్మ ఆలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక భవనం ప్రారంభంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు తోపులాట

### - ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించిన కాంగ్రెస్ కార్యకర్తలు
### - ముఖ్యమంత్రి ఫోటో లేకుండా ఎలా ప్రారంభిస్తారు - అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు
### - మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్న వ్యవసాయ అధికారి ఏడిఏ శాక్రి నాయక్



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ మండలంలోని సింగవరం బుక్కాపురం గ్రామాలలో అల్లంపూర్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభం చేయడానికి రావడం జరిగింది. ముందుగా సింగవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని నూతన భవనంకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రారంభోత్సవం చేసిన అనంతరం బుక్కాపురం గ్రామంలో రైతు భవనం వేదికను ప్రారంభోత్సవానికి రావడం జరిగింది రైతు భవనం వేదికను ప్రారంభోత్సవం చేసే ముందు బుక్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు లేకుండా ఎలా రైతు వేదిక భవనం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తారని టిఆర్ఎస్ కార్యకర్తలను నాయకులను ఆ వేదిక ముందు ప్రశ్నించడంతో అక్కడ డిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం ప్రారంభమైంది రైతు వేదిక భవనంను ప్రారంభోత్సవానికి సంబంధిత వ్యవసాయ అధికారులను ఎందుకు ఆహ్వానించలేదని ప్రారంభోత్సవం చేయకముందే జిల్లా అధికారుల నుండి ఎందుకు అనుమతి తీసుకోకుండా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఎందుకు ప్రారంభోత్సవం చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులు ప్రారంభించే ముందు సంబంధిత అధికారుల చేత అనుమతులు తీసుకోవాల్సి ఉండగా దొంగచాటున ఎందుకు ప్రారంభోత్సవం చేయాల్సి ఉందని ప్రశ్నించడంతో బుక్కాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు రైతు వేదిక భవనం నుండి బయటకు పంపించే ప్రయత్నం చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఫ్లెక్సీ ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా రైతు వేదిక భవనం ఎలా ప్రారంభిస్తారని కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని కించపరిచే విధంగా ప్రారంభోత్సవాలు చేయడం ఎంతవరకు సభమని టిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కార్యకర్తలు నిలదీశారు. రైతు వేదిక భవనమును ప్రారంభించే ముందు సమంత జిల్లా కలెక్టర్ ఆయా శాఖ అధికారుల చేత అనుమతులు తీసుకోవాల్సి ఉండగా ఎవరి అనుమతులు లేకుండా ఎందుకు ప్రారంభిస్తున్నారని బుక్కాపురంలోని రైతు వేదిక భవనం ముందు కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులను నిలదీయడంతో ఆ ప్రాంతంలో ఒకరినొకరు ఒక స్థాయిలో దోబూచులాడారు. గ్రామంలో ఉన్న రైతు వేదిక భవనం సంబంధిత ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చేతుల మీదుగా ప్రారంభించే ముందు ఆయా శాఖకు చెందిన అధికారులను పిలవాల్సిన బాధ్యత టిఆర్ఎస్ నాయకులకు తెలియదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడంతో చిలికి చిలికి గాలి వానగా చిన్న వివాదం అల్లంపూర్ పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. కాంగ్రెస్ నాయకులను టిఆర్ఎస్ నాయకులు రైతు వేదిక భవనం దగ్గర గెంటేసి బయటకు పంపించారని అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అల్లంపూర్ సిఐ రాజుకు టిఆర్ఎస్ నాయకుల పై ఫిర్యాదు చేశారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు మాపై దుర్భసలాడారని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బుక్కాపురం గ్రామంలోని రైతు వేదిక భవనం ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారుల నుండి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదని అల్లంపూర్ ఏడిఏ శాక్రీ నాయక్ తెలిపారు.

## వికసితం వివరణాత్మకం

### - వికసిత భారత సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించిన మాజీ మంత్రి డీకే అరుణ





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను గ్రామ సర్పంచ్ జంగారెడ్డి అధ్యక్షతన పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రమే ఉచితంగా పేదలకు గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద రేషన్ బియ్యం అందిస్తోందని ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోందని ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని కల్పిస్తోందని ఇవి గాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా%ా% కేంద్రమే ఇది అమలు చేస్తోందనే విషయం గాని, ఆయా పథకాలపై సరైన అవగాహన కానీ ప్రజలకు అంతగా తెలియడం లేదని దీనికి కారణం వారికి పూర్తిగా అర్థమయ్యేలా చెప్పకపోవడమేనని అరుణ అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రజలకు అర్థమయ్యే భాషలో వాళ్లకు అవగాహన కల్పించడంతోపాటు కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సైతం అవగాహన కల్పించడంతోపాటు ఆయా పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట గ్రామ గ్రామాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంఈఓ మంజుల దేవి ఎంపిఓ అనురాధ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్ బిజెపి సీనియర్ నాయకులు రవి గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు అమరేందర్ రెడ్డి, అంజి శేఖర్ దేవేందర్ బాలరాజ్ కృష్ణయ్య మహేష్ అభిషేక్, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించిన తపస్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం( తపస్) అచ్చంపేట డివిజన్ ఉపాధ్యాయ బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుదవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణనీ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి డైరీని అందజేశారు అనంతరం తపస్ సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా చాలా కాలంగా పూర్తి కాని విద్యారంగ. ఉపాధ్యాయ సమస్యలైన సిపిఎస్ ను రద్దుపరిచి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధణ.బకాయిగా ఉన్న మూడు డీఏలను విడుదల చేసి,పిఆర్సినీ అమలు,పండిట్, పీఇటి పోస్టుల ఉన్నతీకరణ,317 జీవో బాధితులకు న్యాయం, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ తో ప్రమేయం లేకుండా ప్రమోషన్లు కల్పించి, బదిలీల నిర్వహణ,పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించి స్వీపర్లు మరియు స్కావెంజర్ల నియామకం, పాఠశాలలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందజేత, మన ఊరు -మన బడి కార్యక్రమం పనులు అన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో జరపడం,ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఉన్నతి కార్యక్రమాలపై సమీక్ష,వంట కార్మికులకు జీతాలు పెంచి, ప్రతినెల బిల్లులు సకాలంలో అందజేత మొదలగు అంశాలపై దాదాపు 40నిమిషాలు చర్చించి,వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. పై సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే సావధానంగా విని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేటందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు కొంగర శ్రీనివాసులు, పెంట్యా నాయక్, జిల్లా నాయకులు జగదీశ్వర్, అరవిందరావు, రమేష్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, గోవర్ధన్, నాచ, కమలేకర్ నాగేశ్వర్ రావు, ఆంజనేయులు, రాజేష్ రాంగోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి .చంద్రశేఖర్, శివప్రసాద్, తిరుపతయ్య, రవీందర్ రెడ్డి,లింగస్వామి, ఉత్తర కుమార్, మహేష్, శివ, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం

**పాలమూరు మెజర్‌న్యూస్ :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నేడు ఉదయం పదిన్నర గంటలకు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి బుధవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి హాజరవుతున్నారని జిల్లాలోని సిఐటియు అనుబంధ రంగాల రాష్ట్ర,జిల్లా వ్యాప్త ఆయా రంగాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, స్థానిక రిజిస్టర్లు, సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సిఐటియు మండల కన్వీనర్లు జిల్లా కమిటీ సభ్యులు ఆఫీస్ బేరర్లు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు. నెలరోజులుగా చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయడానికి ఈసమావేశం జరగనుందని పేర్కొన్నారు.

## ఎల్కాన్‌పల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్సన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవిక పరిపూర్ణ అధ్వర్యంలో గ్రామ పంచాయతి నూతన భవన నిర్మణాన పనులకు నారాయణ పెట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి శంకుస్థాపన చేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి అంజి మండల నాయకులు శరణ్ నాయక్ శ్రీనివాసు , బాలెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షుడు పుట్టి ఇదప్ప తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం డిఐఈఓ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సిలబస్, టీచింగ్ డైరీస్, అటెండెన్స్ రిజిస్టర్స్ ను క్షుణంగా పరిశీలించారు. రానున్న ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు ఆదేశించారు, కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకుల పనితీరు మెరుగు ఉండడంతో అభినందించారు, కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, వేలు, సదానందం గౌడు ,మల్లేష్, నయూమ్, భీమేష్, రాజేష్, పరశురాం, శ్రీనివాస్, బాలరాజ్ ,లక్ష్మి కాంత్ లక్ష్మయ్య, సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అవిశ్వాస తీర్మానంపై బిజెపి కౌన్సిలర్లతో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చర్చ



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్:** పాలమూరు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం ఈనెల 27న ఉన్నట్టు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ఇచ్చిన నోటీసుల పంపిన అంశంపై భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లతో మాజీమంత్రి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బుధవారం ఆమె నివాసంలో చర్చించారు. అవిశ్వాస తీర్మానంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు నిర్వర్తించవలసిన విధివిధానాల పట్లమార్గదర్శనం చేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అచ్చుగట్ల అంజయ్య కౌన్సిలర్ రామాంజనేయులు, చిన్న వీరయ్య తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణ నాయక్, కృష్ణవర్ధన్ రెడ్డి, పి సత్యం లు పాల్గొన్నారు.

## గద్వాల 300 పడకల ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గద్వాల 300 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి అన్ని సౌకర్యాలు వెంటనే కల్పించాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి కలెక్టర్ ఛాంబర్ నందు టి.ఎస్.ఎం.ఐ.డి.సి, డిఎంహెచ్ఓ, ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 300 పడకల జిల్లా ఆసుపత్రి అవసరమైన అన్ని వసతులతో భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. వైద్య కళాశాల, 300 పడకల జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల సంబందించి ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ వివరాలు, మార్పులు, పనుల పురోగతి గురించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి సంబందించిన పూర్తి ప్లాన్ ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిసిటీ కలెక్షన్, తాగునీటి వసతి, ఇతర పనులు ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలనీ టి.ఎస్.ఎం.ఐ.డి.సి ఇంజనిర్ అధికారులకు ఆదేశించారు. ప్రధాన రహదారి నుండి ఆసుపత్రి గేటు వరకు సి.సి రోడ్డు, ఆసుపత్రి భవనం వెనుక వైపు కాంపౌండ్ వాల్, సెప్టిక్ ట్యాంక్ అదనపు నీటి అవుట్‌లెట్ పాయింట్ వద్ద సోక్ పిట్ నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. అన్నింటిని దృష్టిలో ఉంచుకోని జనరేటర్లు ను అమర్చాలని అన్నారు. జిల్లాలో పబ్లిక్ హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతి గురించి తెలుసుకొని వాటి పనులను పూర్తి చేయాలని వైద్యశాఖ అధికారికి ఆదేశించారు. అలంపూర్ 100 పడకల ఆసుపత్రికి మిషన్ భగీరథ నీటి సరఫరా కనెక్షన్, డ్రైనేజీ సిస్టం పనులు పూర్తి చేయాలనీ అధికారులు తెలిపారు. పెండింగ్ ఉన్న పనులను త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి నందు వైద్యులు ,వైద్య సిబ్బంది ఎంతమంది ఉన్నారని సూపరింటిండెంట్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం లో డి.ఎం.ఎచ్.ఓ శశికళ, సుపరింటెన్డెంట్ డాక్టర్ కిశోర్, టి.ఎస్.ఎం.ఐ.డి.సి జయపాల్ రెడ్డి, ఎ.ఈ రహీమ్ పాల్గొన్నారు.

## రానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి : డీఈఓ గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేస్తూ వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను డిఈవో గోవిందరాజులు ఆదేశించారు. బిజినపల్లి మండలంలోని మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం డిఈవో గోవిందరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అమలుపరుస్తున్న ఎఫ్ఎల్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. 'లక్ష్య' కార్యక్రమంలో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తరగతి గదిలో అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, చదువుపట్ల ఆసక్తి పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు రోజూ పాఠశాలకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులను డీఈవో ఆదేశించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను పేదప్రజలకు అందజేయడమే ప్రధానమంత్రి మోడీ లక్ష్యం

### - మహిళా మోర్చా బాలానగర్ మండల మాజీ అధ్యక్షురాలు లక్ష్మి
### - జీడిగుట్ట తండాలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభం



**బాలానగర్ మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను నిరుపేదలకు చేరవేయడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ యొక్క ముఖ్య లక్ష్యమని బాలనగర్ మండల మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కేతావత్ లక్ష్మి తెలిపారు. వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం బాలానగర్ మండల పరిధిలోని జీడిగుట్టలో ఏర్పాటుచేసిన వికాసిత్ భారత్ సంకల్పయాత్రను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న నిరుపేదలకు పీఎం జన్ ధన్ యోజన, పీఎం సురక్ష భీమా యోజన, పీఎం జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎంస్వానిది యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పిఎం ముద్రా యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్, ఆహార భద్రత, మరెన్నో పథకాలతో నిరుపేదలకు ఎన్నో ఉపయోగాలు కలుగుతున్నాయని ఆమె తెలిపారు వికాసిత్ సంకల్పయాత్ర జనవరి 26వ తేది వరకు కొనసాగుతుందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఈ అవకాశాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆమె కోరారు రాబోయే రోజుల్లో భారతదేశంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ నాయక్, సక్రు నాయక్, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ముద్ర యోజనలోన్ మేళాను

## జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - నాగర్‌కర్నూల్ ఎస్బిఐ జనరల్ మేనేజర్ గురుప్రసాద్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం నుండి జనవరి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ప్రధానమంత్రి ముద్ర యోజన లోన్ మేళా ను నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి ముద్ర యోజన లోన్ మేలను ఎస్బిఐ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి ముద్ర యోజన మేళా కింద 10 లక్షల వరకు ఎలాంటి ఆస్తి తనఖా లేకుండా వ్యాపారం చేసుకునేందుకు లోన్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి ముద్రా లోన్ మేళాకు రాలేనటువంటి ఖాతాదారులు నేరుగా సంబంధిత బ్రాంచ్ నందు సంప్రదించి వ్యాపార రుణ సదుపాయాలను పొందాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డొక్కు.. డొక్కు..





### - డొక్కు బస్సులతో ప్రమాదం
### - భయాందోళనలో ప్రయాణికులు
### - ఆర్టీసీ నిర్వాకంతో తరచూ ప్రమాదాలు

**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** డొక్కు బస్సులతో ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. కాలం చెల్లిన బస్సులు రోడ్లపై చెక్కర్లు కొడుతుండడంతో అవి ఎప్పుడు?.. ఎక్కడ?.. ప్రమాదానికి గురవుతాయోనని ఆందోళన చెందుతున్నారు గత్యంతరం లేక చాలాచోట్ల డొక్కు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు సురక్షితంగా గమ్యానికి చేరాలంటే ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి.. అనే మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఆచరణలో మాత్రం ఆర్టీసీ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుంది డొక్కు బస్సులను రోడ్లపై తిప్పుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతుంది. తీరు మారకపోతే ఆర్టీసీకి ప్రయాణికులు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.